ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 10-12-2025 | పేజీలు: 16

# విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై యాప్ ద్వారా పర్య వేక్షణ


**ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యు వరాజ్ మర్మాట్**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** వసతి గృహాలు ఆశ్రమం పాఠ శాలలో విద్యార్థులకు పెట్టి భోజనం పై పౌష్టికాహారం పై యాప్ ద్వారా పర్యవేక్షణ చే యడం జరుగుతుందని సమగ్ర గిరిజన వ్యవధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మార్ట్ అన్నారు. ఉమ్మడి ఆ దిలాబా ద్ జిల్లాలోని సమగ్ర గిరిజనా భివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పరిధి లోగల ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్-ఆ సిఫాబాద్ జిల్లా లలో ఉన్న గిరి జన పాఠశాలలు, సంక్షే మ వసతి గృహాలలో విద్యార్థు లకు అందిస్తున్న పౌష్టి కాహారం పై ఐటిడిఏ పల్స్ యాప్ ద్వా రా నిరంతర పర్యవేక్షణ జరు గు తోందని ఉట్నూర్ ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలి పారు. విద్యార్థులకు అందించే కామన్ డైట్ మెనూను సక్రమం గా అమలు చేయడాన్ని పర్య వేక్షించేందుకు ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు ఆయన వెల్ల డించారు. ఈ యాప్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికా రులు ప్రతి రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజ నం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనాల ఫోటోలను అప్‌లోడ్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు యాప్‌ను సమర్థంగా వినియోగిస్తూ ఫోటోలు, వివరాలు తరచూ అప్లోడ్ అవుతున్నాయని, ఈ వివరాలను ఐటిడిఏ కార్యాలయం రోజువారీగా సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. యాప్ వినియోగంలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆహార నాణ్యత, పరిశు భ్రతను నిర్ధారించేందుకు అప్‌లోడ్ చేసిన ఫోటోలను ప్రాజెక్టు అధికారి పేషి రోజువారీగా పరిశీలిస్తోందని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారుల ద్వారా అప్‌లోడ్ చేసిన ఆహార అంశాలు, వాటి నాణ్యతను ఎ.ఐ. ఆధారంగా కూడా పరిశీలించే విధానం అమలులో ఉందని తెలిపారు.



2లో



# హోరా హోరీ

## సర్పంచ్ నువ్వా.. నేనా..

- పోటాపోటీగా ఎన్నికల ప్రచారం
- ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో బిజీ
- గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల వ్యూహాలు
- పల్లెల్లో ఊపందుకున్న రాజకీయ వేడి

2లో

# ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి)**

మొదటి విడత గ్రామపంచా యితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమి షనర్ రాణి కుముదిని అధికా రులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం మొదటి వి డత గ్రామపంచాయితీ ఎన్నిక ల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎ న్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ, జిల్లాల వా రిగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించే సర్పంచ్, వార్డు మెంబర్



# ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగకూడదు

స్థానాలు, ఎన్నికల ని ర్వాహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ని కల సామాగ్రి పంపిణీలో ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎ న్నికలను పారదర్శకంగా, ప్ర శాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్ర క్రియను పకడ్బందీగా పూర్తిచే యాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెం డు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుం డా చూడాలన్నారు. ఉప స ర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచే యాలన్నారు. ఈ వీడియో కా న్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ, జిల్లాలో మొదటి విడత ఎన్నికల్లో భాగంగా ఆరు మం డలాల్లో, 166 సర్పంచ్, 1392 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్ని కలు జరుగనున్నాయి అని చె ప్పారు. పోలింగ్ సామాగ్రి పం పిణీకి పకడ్బందీ ఏర్పాట్లు పూ ర్తి చేశామని పేర్కొన్నారు. సరి పడినంత మంది సిబ్బందిని ని యమించడంతో పాటు, వారికి శిక్షణ పూర్తి చేశామని తెలిపా రు. ఎన్నికల నిర్వహణకు అ న్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు. పోలీసు బందోబస్తు తో ఏర్పాటు చేస్తామని పేర్కొ న్నారు. మొదటి విడత ఎన్నిక లను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చేస్తామని వివరించారు. ఈ వీడియో కా న్ఫరెన్స్ లో ఎస్పీ అఖిల్ మహా జన్, ఎన్నికల సాధారణ పరిశీ లకులు టి.వెంకన్న, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజే శ్వర్, డిపిఓ రమేష్, డిడబ్ల్యు ఓ మిల్కా, డిఎల్పీవో ఫణింద ర్, ఇతర అధికారులు, సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

# హెూరా హెూరీ గా సాగిన పంచా యితీ ఎన్నికల ప్రచారం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** పంచాయతీ ఎన్నికల మొదటి విడత ప్రచారం ముగిసింది. గత కొన్ని రోజులుగా హెూరాహెూరీ జరిగిన ఎన్నికల ప్రచారం మంగళవారం సా యంత్రానికి ముగిసింది ఇక ప్ర శాంత వాతావరణంలో ఎన్నిక లు జరగనున్నాయి. ఆదిలా బాద్ జిల్లాలో ఈనెల 11 న(గు రువారం) జరుగనున్న తొలి వి డత గ్రామ పంచాయతీ ఎన్ని కల సందర్భంగా, ఎన్నికల ప్ర చారంపై అధికారులు కీలక ఆ దేశాలు జారీ చేశారు. తొలి వి డత ఎన్నికలు జరిగే ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూ డ, సిరికొండ, ఇచ్చోడ మండ లాల పరిధిలో సాయంత్రం 5:00 గంటల (17:00 %స్త్రతీం%) వ రకు మాత్రమే అభ్యర్థులు త మ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బ హిరంగ ప్రచారానికి అనుమతి ఉండదు.

**నిషేధాజ్ఞల అమలు:**

ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండ లాల్లో నిషేధాజ్ఞలు మంగళ వారం సాయంత్రం 5 గంటల నుండి (సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్) అమలులోకి వస్తాయి. ఐ దుగురు లేదా అంతకంటే ఎ క్కువ మంది గుమి గూడటం నిషేధం. మద్యం దుకాణాలు బంద్: ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరి యు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివే యాలని అధికారులు ఆదేశిం చారు.

**పోలింగ్ వివరాలు:**

పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గం టల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడు తుంది.

**ఓట్ల లెక్కింపు:**

పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నా డు) సాయంత్రం ఓట్ల లెక్కిం పు, ఫలితాల వెల్లడి జరుగు తుంది.


# తొలి విడత పోలింగ్ ఏర్పాట్ల ను పరిశీలించిన కలెక్టర్







**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఏర్పాట్లను జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళ వారం నార్నూర్ మండలంలో పరిశీలించారు. తడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశా లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిం చి, సిబ్బంది నియోజకవర్గాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు, పో లింగ్ మెటీరియల్ అందుబా టు, భద్రతా చర్యలు, అమలు చేస్తున్న మోడల్ కోడ్ ఆఫ్ కం డక్ట్ సహా పలు అంశాలను ఆ రా తీశారు.తరువాత నార్నూర్ మండల కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రి బ్యూషన్ కేంద్రంను కూడా కలె క్టర్ పరిశీలించారు. పోలింగ్ సి బ్బందికి మెటీరియల్ పంపిణీ విధానం, రవాణా సదుపాయా లు, క్యూలైన్ నిర్వహణ, సహా యక డెస్క్ వ్యవస్థ వంటి అం శాలు సమగ్రంగా పరిశీలిం చారు. పోలింగ్ రోజు ఎటువం టి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు.జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియను పార దర్శకంగా, శాంతియుతంగా ని ర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికా రులను ఆదేశించారు.ఈ సం దర్శనల్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధి కారి యువరాజ్ మర్మాట్, స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో, తహసి ల్దార్, సంబంధిత శాఖల అధి కారులు పాల్గొన్నారు.




# మంత్రి అండ ఉన్నా వెనకడుగు..

- సర్పంచ్ భరి నుండి వైదొలిగిన అధికారపార్టీ అభ్యర్థి
- ఓటమి భయంతోనే తప్పుకున్నట్లు విమర్శలు

**చెన్నూరు డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):** మంత్రి సపోర్ట్ ఉన్నప్పటికీ ఓటమి భయంతో మండలంలోని సుందరశాల గ్రామ అధికారపార్టీ అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకోగా స్థానికంగా చర్చనీయాంశం అయింది. సుందరశాల గ్రామ పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ మహిళా కాగా, మంత్రి మద్దతు ఆశిస్తూ గుండ రాం గోపాల్ రెడ్డి, గుండ సత్యనారాయణ రెడ్డి, గుండ భాస్కర్ రెడ్డి వంటి అధికారపార్టీ నేతలు వారి సతీమణులను సర్పంచ్ భరిలో నిలిపేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీ కోసం ఏళ్ల తరబడి అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలను కాదని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అనూహ్యంగా ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న గుండ సత్యనారాయణ రెడ్డి సతీమణి గుండ వనజకు మద్దతుగా నిలుస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న సత్యనారాయణ రెడ్డి మంత్రి మద్దతును తిరస్కరిస్తూ ఆయన సతీమణి వనజతో నామినేషన్ విత్ డ్రా చేయించి సర్పంచ్ పోటీ నుండి తప్పుకుంటున్నారు. మంత్రి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించినప్పటికీ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వనజ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారని కార్యకర్తలు విమర్శల వర్షం కురిపిస్తూ, నిష్పక్షపాతంగా పార్టీ కోసం కృషి చేస్తున్న మరో వ్యక్తికి మంత్రి మద్ధతుగా నిలవాలని అధికారపార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

# హెూరా హెూరీ

**మామడ డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం హెూరా.. హెూరీగా సాగుతుంది. పల్లె పగ్గాలు చేజిక్కించుకునేందుకు అభ్యర్థులు ఎవరికి వారు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థులను ఓటమిపాలు చేసేందుకు తమదైన శైలిలో కృషి చేస్తున్నారు. సర్పంచ్ నువ్వా.. నేనా అనే విధంగా పోటీ తత్వంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తుండటంతో పల్లెల్లో రాజకీయ వేడి ఊపందుకుంది.

# ప్రతి ఒక్క ఓటరు పోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫో టో గుర్తింపు పత్రం చూపాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. మంగళవారం నార్నూర్, గాదిగూడ మండలాల్లో ఎన్నిక ల ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికా రులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత నేపథ్యం లో గాదిగూడ మండల పరిష త్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. సి బ్బంది కూర్చొబెట్టే విధానం, ఓటింగ్ సామగ్రి పంపిణీ, భద్ర తా ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించి, ఎన్నికల ప్రక్రియ లో ఎలాంటి లోపాలు చోటుచే సుకోకుండా సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు పత్రం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. %జూ×జ% (ఓటర్ %×ఱ%) ఉన్నవారు దానిని చూపాలి. %జూ×జ% లేనివారు క్రింద పేర్కొన్న 18 ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తీసుకువెళ్లాలని అన్నారు.

# గోదావరి నది పరిక్రమణలో భాగంగా శ్రీ అరుణ్ శర్మ నేతృత్వంలో 300 మంది మహాత్ముల భారీ శోభాయాత్ర



ఖానాపూర్ భక్తులు పూలతో ఘన స్వాగతం



**ఖానాపూర్ డిసెంబర్ 9( ప్రజా జ్యోతి ):** భారదేశం నుంచి 300 మంది సాధు మహాత్ములు, పీఠాధిపతులు, యోగులు, సత్పురుషలు నిర్మల్ జిల్లా మీదుగా ఖానాపూర్ పంచముఖ హనుమాన్ చౌరస్తా రహదారి గుండా సుమారు 70 కాన్వాయిల్లో విచ్చేసిన స్వాములు పీఠాధిపతులకు ఖానాపూర్ ప్రాంత భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు శ్రీశ్రీశ్రీ రాములు మహారాజ్ శ్రీ కేదారేశ్వర ఆశ్రమం నందిపేట్ స్వామి శ్రీ రాజేంద్రదాస్ దేవాచార్య మహారాజ్ శ్రీమధి జగద్గురు శ్రీశ్రీశ్రీ ములు రాఘత్వర్ బృందావన్ థా%శీ% లతోపాటుశివరాజయోగి కృష్ణ స్వామీజీ రాజశ్యామల పీఠం స్వాములువిచ్చేసారు ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు ఇతర భక్తులు,మహిళలు శ్రీ శివ సాయి వీరాంజనేయ ప్రధాన అర్చకులు రామోజుల రామకృష్ణ శర్మ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

# సాధునం దర్శనం పుణ్యం స్పర్శనం పాపనాశనం

**సంభాషణం కోటి తీర్థం అనుగ్రహం మోక్షకారకం**

**నిర్మల్, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఉత్తర భారతదేశం నుండి 300 మంది సాధు మహాత్ములు, సత్పురుషలు, యోగులు, ఋషి సమానులు, సిద్ధ పురుషులు గోదావరి పరిక్రమ ( ప్రదక్షిణ ) నిమిత్తంగా బయలుదేరి ఈరోజు నిర్మల్ చేరుకున్నారు.గోదావరి నది మహారాష్ట్రలోని నాసిక్ లో ప్రారంభమై ఆంధ్రప్రదేశ్లో అంతర్వేదిలో సముద్రంలో కలుస్తుంది. మహాత్ములందరూ 15 రోజులపాటు నాసిక్ నుండి బయలుదేరి గోదావరి మార్గాన్ని అనుసరించి సముద్రం వరకు వెళ్లి అక్కడినుండి అంతర్వేదిని చేరుకొని యానం అనే ప్రాంతం నుండి అవతలి వైపుకు చేరుకొని సముద్రాన్ని దాటుకొని మళ్లీ నాసిక్ చేరుకుంటారు. ఈ ఒక్క యాత్రను మనం గోదావరి పరిక్రమ అంటాము.గోదావరి నది నాసిక్ నుండి ప్రారంభమై బాసర్ మీదుగా కాలేశ్వరం చేరుకొని అక్కడి నుండి భద్రాచలం ఆ తర్వాత రాజమండ్రి ఆ తర్వాత అంతర్వేదిలో తల్లి సముద్రంలో విలీనం అవుతుంది. ఈ మొత్తం యాత్రకి 15 రోజుల సమయం పడుతుంది. దీనిలో భాగంగానే మన నందిపేట్ మహారాజ్ శ్రీ శ్రీ శ్రీ మంగి రాములు మహారాజు కూడా యాత్రలో ఉన్నారు .కాబట్టి ఈరోజున గోదావరి ప్రదక్షిణకు బయలుదేరిన 300 మంది మహాత్ములు, పీఠాధిపతులు, యోగులు , సత్పరుశులు, శ్రీ శ్రీ శ్రీ నందిపేట్ రాములు మహరాజ్ సమేతంగా నిర్మల్ కి చేరుకున్నారు. ఈనెల మార్గశిర మాసం, చాలా



పుణ్యప్రదమైన మాసం, ఈ మాసంలోనే మనకు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఒకే చోట 300 మంది మహాత్ముల, పుణ్యపురుషుల, దివ్య ఆత్మల దర్శనం ఎంతో పుణ్యప్రదం. ఈ దర్శన కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు,భక్త మహాశయులందరూ, మాతృ శక్తి ,వ్యాపార సంఘాలు, ఆధ్యాత్మిక మరియు ధార్మిక వ్యక్తులు పుర ప్రముఖులు, నాయకులు, డాక్టర్స్, ఇంజనీర్స్, టీచర్స్, నిర్మల్ నగరంలోని అల్ ఆఫీసియల్స్,అల్ ప్రొఫెషనల్స్ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం జరిగింది. మహాత్ముల ఆశీర్వాదం పొంది భావితరాలకు 300 మంది మహాత్ముల దివ్య మంగళ ప్రధమైన ఆశీర్వాదాలను పొంది వచ్చే ఏడు తరాల వరకు సుఖ సంతోషాలను, ఆయు-రారోగ్యాలను అష్టై-శ్వర్యాలను, ధన- ధాన్యాలను పొంది తరించాలి కోరుకున్నారు.

## తపన అంతా ఆదిలాబాద్ బాగు పడాలని

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** తాను ఎమ్మెల్యే గా గెలిచిన త ర్వాత ఆదిలాబాద్ అంతా బా గు పడాలనే తపనతో పని చే స్తున్నానని, ఆ దిశగా కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇప్పటికే అనేక అభివృద్ధి పను లు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. గ్రామ పంచాయితీ ఎ న్నికల ప్రచారంలో బాగంగా ఆదిలాబాద్ రూరల్ మండ లంలోని భీంసరి గ్రామంలోమం గళవారం నిర్వహించిన ప్రచా రంలో పాల్గొని బీజేపీ బలపరి చే కార్తీక్ గెలుపు కోసం కత్తెర గుర్తుపై ఓటు వేయాలని కోరా రు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తు లు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో తిరుగుతూ బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓట ర్లను విన్నవించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంక ర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఎయిర్ పోర్టును తీ సుకువచ్చేందుకు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. గ్రా మాల్లో అన్ని అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చా రు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు ముకుంద్, దయా కర్, జోగు రవి, గంగాధర్ గ్రా మస్థులు పాల్గొన్నారు.





# సమర్థులను గెలిపించండి గ్రామ అభివృద్ధికి నిధులు తెప్పిస్తా

**మావల గ్రామంలో ఎన్నికల ప్ర చారంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**మావల, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** తాను ఎమ్మెల్యే గా గెలిచిన త ర్వాత ఆదిలాబాద్ అంతా బా గు పడాలనే తపనతో పని చే స్తున్నానని, ఆ దిశగా కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇప్పటికే అనేక అభివృద్ధి పను లు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. గ్రామ పంచాయితీ ఎ న్నికల ప్రచారం లో బాగంగా ఆదిలాబాద్ మండలంలోని మావల గ్రామంలో మంగళ వారం నిర్వహించిన ఎన్నికల ప్ర చారంలో పాల్గొని బీజేపీ బలపరిచే సతీష్ గెలుపు కోసం కత్తెర గుర్తు పై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగాగ్రామా నికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ స్తులు డప్పు చప్పులతో ఘ నంగా స్వాగతం పలికారు. గ్రా మంలో తిరుగుతూ బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపిం చాలని ఓటర్లను విన్నవించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్రజలు ఎంతో కా లం ఎదురు చూస్తున్న ఎయిర్ పోర్టును తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేయడం జరిగింద న్నారు. గ్రామాల్లో అన్ని అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టే బా ధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు ముకుంద్, రఘుపతి, దయా కర్, ఆకుల ప్రవీణ్,గంగాధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ సర్పంచ్ ను సన్మానిం చిన సామ్రాట్ అశోక ట్రస్ట్ చైర్మ న్

**సిరికొండ, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** ఏకగ్రీవ సర్పంచ్ పెందూర్ లక్ష్మ ణ్ రావుని వ్యాపార వేత్త, మా జీ జడ్పిటీసీ సభ్యులు, ముస్తా పురే అశోక్ ఘణంగా సన్మానిం చారు.సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామ సర్పంచ్ గా పేందూర్ లక్ష్మణ్ రావుని గ్రామ స్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ సందర్భంగా రాయిగూ డలో వ్యాపారవేత్త, మాజీ జ డ్పిటీసీ సభ్యుడు, సామ్రాట్ అశోక చారిటబుల్ ట్రస్ట్ చైర్మ న్, ముస్తాపురే అశోక్, మాజీ జడ్పిటీసీ, సిందే కిషన్, డాక్టర్ మారుతి, ఏకగ్రీవంగా ఎన్నుకో బడిన సర్పంచ్ పేందూర్ లక్ష్మ ణ్ రావుని, సన్మానించి అభి నందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పటేల్ పంద్రం హన్మం త్ రావు, మాజీ సర్పంచ్ జుగ్న క్ కృష్ణ, పంద్రం శ్రీ కాంత్, దేవ రి, సిడాం మదన్, మహాజన్, పంద్రం భూమన్న, పంద్రం దేవు జి, పంద్రం విట్ఠల్, ఆత్రం శం బు, జుగ్నక్ లచ్చు, సీడాం మ నోహర్, పంద్రం రమేష్, గ్రామ స్థులు యూత్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.






# పాత ఖానాపూర్ తాలూకాలో ముగిసిన ఎన్నికల ప్రచారం

**ఖానాపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పాత తాలూకాలు ఈనెల పదకొండవ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే 4మండలాలు అయిన దస్తురాబాద్, ఖానాపూర్, పెంబి, కడెం, పరిధిలో మంగళవారం సాయంత్రం5 గంటల వరకు ముగిసింది. అయితేఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ 4మండలాల్లో నిషేధాజ్ఞలు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి (సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులోకి స్థానిక పోలీసులు తీసుకున్నారు 5గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధ మనీ ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్ తెలిపారు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో బుధ గురువారాలు అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. కాగా మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను 11వ తేదీ, గురువారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుందని పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయంత్రం ఓట్లను లెక్కించి, ఫలితాల వెల్లడి జరుగుతుందని అభ్యర్థులు ఓటర్లు ప్రజలు శాంతియుతంగా ఎన్నికలు ముగిసేంతవరకు సహకరించాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

**-బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ సాయి**




**బోథ్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనల్లో పాటించాలని బోథ్ ఎస్ఐ శ్రీ సాయి పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు నగదును వెంట తీసుకెళ్లాలని తెలిపారు. పరిమితికి మించి నగదు వెంట తీసుకెళ్లే సమయంలో రసీదులు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. అలాగే అక్రమ మద్యం తరలింపు, ప్రజలను బలవంతంగా ఎవరు మభ్య పెట్టవద్దని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద ప్రత్యేక నిఘ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పోలింగ్ సమీపంలో దుకాణ సముదాయాలను మూసివేయాలని, చెప్పారు. పోలింగ్ రోజు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా, శాంతి సామరస్యతను ప్రతి ఒక్కరు పాటించాలని పేర్కొన్నారు. అసాంఘిక, అలజడులకు ఆస్కారం లేదని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చట్టపరకారం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్రవ్యాప్త వీడియో కాన్ఫరెన్స్

**కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లాఎస్పీ కలెక్టర్**

**నిర్మల్, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి అంతరాయం లేకుండా, పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల మాట్లాడుతూ మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని,సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అదనపు భద్రతా చర్యలు చేపట్టామని,ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# అధికార పార్టీ అభ్యర్థులను గెలిస్తే మరింత అభివృద్ధి

**డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి ):** అధికార పార్టీ అభ్యర్థుల్ని గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని స్థానిక సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఖానాపూర్ మండలంలోని వివిధ గ్రామాల ఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు చివరి ప్రచారం రోజైన మంగళవారం మండలంలోని రాజుర, చందునాయక్ తండా, సింగపూర్, తర్లపాడు, బాధనకుర్తి గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీ తో గెలిపించాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకుల తప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చాక రెండేళ్ల కాలంలోనే గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పింఛన్ లు, రేషన్ కార్డులు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించటం జరిగిందని, అధికార పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి



చెందుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం కంకణ బద్ధులై పని చేస్తున్నామని, కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు చిన్నం రవీందర్, గుగ్లావత్ బిక్సింగ్, గుడాల రాజన్న, దొనకేని లక్ష్మీ దయానంద్అన్నారు వార్డ్ అభ్యర్థులు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజుర సత్యం, నాయకులు నిమ్మల రమేష్, నిమ్యా నాయక్, షబ్బీర్ పాషా, కిషోర్ నాయక్, లొకిని జాని కుమార్, బొడ్డు నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. ఓటింగ్ రోజు అందరూ ఓట్లు వేసే విధంగా అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు

# బాలికల హైస్కూల్లో పోలీసుల భారీ బందోబస్తుతో ఎన్నికల సామాగ్రి భద్రం

**ఎంపీడీవో రమాకాంత్ వెల్లడి నేడు కేంద్రాలకు తరలింపు**

**ఖానాపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి ):** సర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నికల సందర్భంగా 11 జరిగే 168 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సామాగ్రిని ఖానాపూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో భద్రపరచినట్లు ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు ఈ మేరకు స్థానిక సిఐ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు పలువురు పోలీసులు భద్రపరిచిన పోలింగ్ సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు కాగా బుధవారం ఉదయం ఒక రోజు ముందు నుండే ఆయా కేంద్రాలకు మండల రిటర్నింగ్



అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సామాగ్రి అప్పగిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సంధ్యారాణి ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు పలువురు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నుకున్న మర్లపెల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు



**బోథ్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని మర్లపెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికలను పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు, మహిళా సోదరులు సహకారంతో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామస్తులంతా ఐక్యమత్యంతో ఏకతాటిగా తీసుకున్నటువంటి ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముందు ముందు ఇంకా ఏదైనా కార్యక్రమాలు ఉంటే వాటన్నిటికీ గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ముందుకు తీసుకెళ్లాలా చూడాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎన్నికైన వారిని అభినందించారు. వార్డు సభ్యులుగా లాడేవార్ స్వాతి తలంపుల రమేష్ పడిగల రాములు రాథోడ్ అంబాజీ లాడేవార్ తుకారాం రామెల్లి వర్షశ్రీ బుయ్యారి రేవతి దాసరి లష్య ఎన్నికైనట్లు తెలిపారు.

# మాజీ ఎంపీ సోయం బాపూ రావు, డిసిసిబి అధ్యక్షులు భో జారెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన భీంపూర్ మండల వాసులు

**బీజేపీ పార్టీ బలపరిచిన ఏకగ్రీ వంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ లో చేరిక**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 9,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం లోని జల్కొరి గ్రా మం లో ఏక గ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ మాడవి లక్ష్మి అనిల్, ఉప సర్పంచ్ టెకం సురేష్, వా ర్డు మెంబర్లు గ్రామ పటేల్, మ డావి గోవింద్, దత్తు, లక్ష్మ న్, కేశవ్, అజయ్, రాజు, తదిత రులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ మాజీ ఎం పీ సో యం బాపూరావు పా ర్టీలోకి కండువాలు కప్పి స్వాగ దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని పథకాలను చూసి ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు కాం గ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి పార్టీ బలోపేతం చేసిన వా రిని గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నా రు.

# జైనథ్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వం లో కార్యక్రమం**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

**పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రె స్ శ్రేణులు**

**జైనథ్, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** అరవై ఏళ్లుగా నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాం క్షను యూపీఏ చైర్ పర్సన్ గా సోనియాగాంధీ అర్థం చేసుకుని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇ చ్చిన దేవత సోనియా గాంధీ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం జై నథ్ మండల పర్యటనలో భా గంగా మండల కేంద్రంలో కాం గ్రెస్ శ్రేణులతో కలిసి సోనియా గాంధీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారీ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించు కొని సోనియా గాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కో సం ఆత్మ బలిదానాలు చేసు కుంటున్న యువకుల త్యాగా లు చూసి చలించిపోయి పార్టీ కి నష్టం జరుగుతుందని తెలిసి నా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన తె లంగాణ తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత అన్నారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమం లో డీసీ సీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , గిమ్మ సంతోష్ రావు, జైనథ్ మండల కాంగ్రెస్ ఇంచార్జిలు లోక ప్రవీణ్ రెడ్డి , తుమ్మల వెంకట రెడ్డి,యాళ్ల పోతారెడ్డి, అతిఖ్ ఉర్ రెహమాన్,ఎంఎ షకీల్, సాయిచరణ్ గౌడ్,చిట్ల మల్లారెడ్డి జైనథ్ మండల కాం గ్రెస్ నాయకులు మార్కెట్ కమి టి చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, గడ్డం రజిత జగదీష్ రెడ్డి , లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ చై ర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి , రాంరెడ్డి, సాహెబ్ రావు, చందు, భూమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు నమ్ముకున్న నాయకులను, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి

**ఇచ్చోడ, డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:** గ్రామ ప్రజలు దమ్ముౖన్న నాయ కులను సర్పంచులుగా ఎన్నుకో వాలని మాజీ కేంద్ర మంత్రి వే ణు గోపాల చారి స్పష్టం చేశా రు. ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్, సిరికొండ గ్రామంలో సర్పంచ్ ఎ న్నికల ప్రచారంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి తో కలిసి పా ల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు. లిగ్రామ ప్రజలు నమ్ముకున్న నాయకులను ఎన్నుకోవాలి, గెలిచిన ప్రతినిధులు పారదర్శకంగా అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేయాలన్న బాధ్యతను గుర్తుచేశారు అభ్యర్థి గుర్తు బ్యాట్ గుర్తు పై ఓటు వేసి షేక్ షమీన్ భాను గారిని ఘన మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఆయన కోరారు వారి వెంట ఇచ్చోడ వ్యవసాయ శాఖ మార్కెట్ అధ్యక్షులు సత్యవతి కోటేష్ గారు మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి మైనార్టీ చైర్మన్ ముస్తఫా సీనియర్ నాయకులు మెహబూబా, పట్ల గోవర్ధన్ యుసిప్ తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీ భల పరిచే అభ్య ర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి

**మాజీ ఎంపీ సోయం బాపూరా వు**

**సిరికొండ, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో అధికార పార్టీ రా ష్ట్రం బలపరిచిన నాయకుల ను సర్పంచులుగా ఎన్నుకొని గ్రామాలను అభివృద్ధి చేసు కో వాలని, అధికారంలో ఉన్న పా ర్టీ నాయకులను గెలిపిస్తేనే గ్రా మాలు అభివృద్ధి చెందుతాయ ని మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపూరావు అన్నారు. పంచాయితీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు ఆదిలాబాద్ జిల్లా సి రికొండ మండలంలోని పాచ్చం పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కొట్నాక్ జంగుని గెలిపించాలని కోరారు. గ్రామ స్తులంత ఉంగరం గుర్తుకు ఓటే సి భారీ మెజార్టీ తో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవా లన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపే తం చేసిన వారిని గెలిపించు కుంటే ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. గ తంలో 10 సంవత్సరాలు అధి కారం లో ఉన్న పార్టీలు గ్రామా లకు చేసింది ఏమి లేదని, స్థాని క ఎమ్మెల్లే కార్లు వేసుకొని రౌడీ లతో తిరుగుడు తప్ప పని చే సింది ఏమి లేదన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చేర్మెన్ సేడ్మకి ఆనంద్ రావు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురా లు సోనియా గాంధీ జన్మది న వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించా రు. సోనియా గాంధీ జన్మదినా న్ని పురస్కరించుకొని వేడుకల ను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షు లు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ అ డ్డి బోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మా జీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ అల్లూరి సం జీవ్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజల అభి వృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. అ నంతరం రిమ్స్ ఆసు పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రే ణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎస్టిపిపిని సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ అధికారి

జైపూర్: డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి): సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు మంగళవారం జైపూర్ మండలంలో ఉన్న సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి)ను సందర్శించారు. ఈ మేరకు జిఎం ఎం నం ˆసింహరావు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్టిపిపిలోని సెక్యూరిటీ పోస్టులు, మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతం, మిథనాల్ ప్లాంటు, ఏరియా స్టోర్స్‌లను బాలరాజు పరిశీలించారు. సిఐఎస్ఎఫ్ కమాండెంట్‌తో భద్రతా అమలు పరిస్థితులను సమీక్షించి ప్లాంటులో ఎటువంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ పటిష్టంగా కొనసాగాలని సూచించారు. అనంతరం కంట్రోల్ రూమ్ మెయిన్ గేటు, మెటీరియల్ గేటులను తనిఖీ చేసి, వాహనాలు సిబ్బందికి జారీ చేసే గేటు పాస్ ప్రక్రియను పరిశీలించారు. జిఎం కార్యాలయంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌ను శాలువతో




సన్మానించి మొక్కను బహుకరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(ఫైనాన్స్) మురళీధర్, డీజీఎం(పర్సనల్)డి. కిరణ్ బాబు, డీజీఎం (ఎఫ్‌జిడి) మహేందర్, ఎస్వో టు ఈడి కే. వెంకటయ్య, ఎస్వో టు జిఎం శంకర్, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేయడానికి సింగరేణి ఉద్యోగులకు సెలవు

- ఉత్తర్వులను జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

మంచిర్యాల ,9,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సింగరేణి ఉద్యోగులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సెలవు ప్రకటిస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేసింది . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11,24,17 తేదీల్లో మూడు విడతలుగా జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సింగరేణి ఉద్యోగులు కూడా వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఫస్ట్ షిఫ్ట్ మరియు జనరల్ షిఫ్ట్ ల్లో పనిచేసే ఉద్యోగులకు షిఫ్ట్ ప్రారంభంలో రెండు గంటల సెలవు, అలాగే ధ్రీ షిఫ్ట్ లో పనిచేసే ఉద్యోగులకు ఉదయం 11 గంటల నుంచి సెలవు అనుమతిని ఇచ్చారు. సింగరేణి వ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులు ఓటర్లుగా ఉన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ప్రాంతంలోని గనులు, , విభాగాలలో పనిచేసిన ఉద్యోగులకు ఈనెల 11న జరిగే మొదటి విడత ఎన్నికల్లో ఓటు వేయడానికి ఓటు వేయడానికి సెలవు ఇచ్చారు. అదేవిధంగా ఈనెల 17న జరిగే మూడో విడత ఎన్నికల్లో ఓటు వేయడానికి ఎన్నికలు జరుగుతున్న గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్న ప్రాంతాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కార్పొరేట్ ఏరియా , గెస్ట్




హౌస్ , ఎల్లందు ప్రాంతంలో ఉన్న గనులు, విభాగాల పని చేసిన ఉద్యోగుల కోసం సెలవు ఇస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం ప్రాంతంలోని కిస్తారం, ( సత్తుపల్లి) లో ఉన్న గనులు, విభాగాలలో పనిచేసే ఉద్యోగుల కోసం అక్కడ గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నందున సెలవిచ్చారు. అదేవిధంగా ఇదే రోజున జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మందమరి ఏరియాలలోని గనులు విభాగాల్లో, అలాగే శ్రీరాంపూర్ ప్రాంతం లోని ఎస్టిపిపి ఉద్యోగులకు కూడా సెలవు ఇచ్చినట్లు సింగరేణి యాజమాన్యం వివరించింది.

## శాంతియుత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్

కోల్ బెల్ట్ (ఆర్కేపీ) డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మందమర్రి సర్కిల్‌లో పోలీసులు విస్తృత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సీఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో మందమర్రి,రామకృష్ణాపూర్, కాసిపేట్, దేవాపూర్ స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీ సహా 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. చిర్రకుంట, పులిమడుగు, గుడిపెల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెం పొందించారు. ఎన్నికల సమయంలో బెదిరింపులు, తప్పుడు ప్రచారం, అశాంతి సృష్టించే చర్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ప్రజలు భయంలేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.



## రామారావు పేటలో అక్రమ మద్యం సీజ్

జైపూర్, డిసెంబర్ 9: (ప్రజా జ్యోతి): ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నవంయంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో జైపూర్ పోలీసులు



తనిఖీలు నిర్వహించగా రామారావు పేట గ్రామానికి చెందిన పూదరి మల్లేష్ ఇంట్లో 16 లైట్ బీర్లు, 12 కేఫ్ స్ట్రాంగ్ బీర్లు,7 గ్రీన్ బీర్లు, రాయల్ స్టాగ్ క్వార్టర్స్,ఎమ్ సి బాటిల్స్, సహా మొత్తం రూ.11,000 విలువైన మద్యం ను పట్టుకున్నారు,సంఘటనా స్థలంలోనే మద్యం సీజ్ చేసి ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్న సమయంలో మద్యం విక్రయించినందుకు మల్లేష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్సై జె.శ్రీధర్ మాట్లాడారు,ఎన్నికల నేపథ్యంలో అక్రమ కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# తెలంగాణ సాధనలో సోనియా పాత్ర అపారం: సుగుణక్క

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 9 ప్రజా జ్యోతి: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరగ్గా ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్‌తో పాటు అనేక మంది స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సుగుణక్క మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో సోనియా గాంధీ పాత్ర అపారమని, ఆమె దూరదృష్టి వల్లే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ శ్యామ్, మాజీ ఎంపీటీసీ సిడం తిరుపతి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మంగ, గడ్డల సత్తయ్య, లింగు, విజయ్ ఉప్రే, కోవ ఇందిర, విజయ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కార్యకర్తలు, అభిమానులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# జిఎం కార్యాలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నిర్మాణానికి అనుమతి నివ్వాలి

- శ్రీరాంపూర్ బ్రాంచ్ సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మంచిర్యాల ,9,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం (స్టాచ్యూ) నిర్మాణానికి అనుమతిని ఇవ్వాలని శ్రీరాంపూర్ బ్రాంచ్ సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు . ఈ మేరకు మంగళవారం కోరుతూ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ ను అయన కార్యాలయం లో కలిసి వినతి పత్రం ఇచారు .ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైసెన్ ఆఫీసర్ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ,శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బద్రి బుచ్చయ్య, సహాయ కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్ ,ట్రెజరర్ మల్లేష్ ,జాయింట్ సెక్రెటరీ రఘురాం, ఏరియా నాయకులు మరియు పిట్ నాయకులు కొట్టే శ్రీకాంత్, వినోద్, సత్యం, నరేష్, తిరుపతి, సందీప్, నాగేశ్వరరావు, సాంబయ్య, రామచందర్,మధు ,పలువురు బీసీ ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .





## పశుసంవర్ధక అంబులెన్స్ సేవలతో ఆవు, దూడ సురక్షితం

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 9 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండలం అడ్డఘాట్ గ్రామంలో ఈ రోజు ఉదయం ఒక ఆవు ప్రసవంలో ఇబ్బందులు ఎదురై గ్రామస్థులు పశుసంవర్ధక అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్ సిబ్బంది తొందరగా సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఫీల్డ్ ఆఫీసర్ గురుపదం అత్యవసర ప్రసూతి చికిత్స అందించి ఆవు విజయవంతంగా ప్రసవం జరగ?? సహాయపడ్డారు. సకాలంలో వైద్య సహాయం అందించడంతో ఆవు మరియు పుట్టిన దూడ రెండూ ఆరోగ్యంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. పశువుల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వం అందిస్తున్న అంబులెన్స్ సేవలు ఎంతో మేలు చేస్తున్నాయని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో పశువులకు తక్షణ సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఫీల్డ్ ఆఫీసర్ గురుపదం, వివేకానంద, తిరుపతి పేర్కొన్నారు.

## రానున్న కాలంలో బహుజన వాదంను గల్లీ నుంఛి ఢిల్లీ దాకా తీసుకు వెళ్తాము

రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు

మంచిర్యాల ,9,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : రానున్న కాలంలో బహుజన వాదం గల్లీ నుండి ఢిల్లీ దాకా తీసుకు వెళ్తామని అలాగే స్థానిక ఎలక్షన్ నుంఛి అసెంబ్లీ పార్లమెంట్ దాకా బహుజన విధానం మనం ఎంతో మనకంత అని నినదిద్దామని రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు అన్నారు . బహుజన రాజ్య ధికార సాధికార బిసి ,ఎస్సి ,ఎస్టి ఢిల్లీ సమావేశానికి హాజరై ఢిల్లీ నుంచి హైదారాబాద్ కు తిరిగి వస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, డిఎస్పి విశారదన్ మహారాజ్ లు మంగళవారం ఢిల్లీ నుంఛి హైదరాబాద్ వెళ్లే క్రమంలో మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కొద్ది సేపు ఆగారు .ఇక్కడి బీసీ సోదరులను కలసి మాట్లాడారు . వీరిని గోరక్ష స్టేట్ వైస్ ప్రెసిడెంట్ న్యాయవాది కొట్టే నటేశ్వర్ , బిసి లీడర్లు నరేడ్ల శ్రీనివాస్,సదానందం, ఎదుల రమేష్, సమ్మయ్య, రాజు, అరుణ్ తదితరులు కలిశారు . జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో శాఖలలో న్యాయం జరగాలంటే రాజకీయంలో బహుజన వాదం వినపడే విధంగా యువత రాజకీయంలోకి రావాలని, అలాగే మహిళలు కూడా రాజకీయాలలోకి రావాలని వారు కోరారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పద్మశాలి, బీసీ బిడ్డల గెలుపు కోసం కృషి చేయాలి

మంచిర్యాల ,9,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు మెంబర్స్ గా పోటీ చేస్తున్న పద్మశాలి బీసీ బిడ్డలని గెలిపించే విధంగా రాష్ట్రంలోని పద్మశాలీయులు , బీసీ వర్గాలు కృషి చేసి అత్యధిక స్థానాలు గెలిపించి బీసీల సత్తా రాష్ట్రవ్యాప్తంగా చాటాలని మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ మరియు వివిధ బీసీ సంఘాల సమావేశం లో రాష్ట్రంలోని పద్మశాలీయులను, బీసీ సామాజిక వర్గాల నాయకులకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధిపత్య కులాలకు అడ్డుకట్ట వేయాలంటే బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలే పునాదిరాళ్లుగా భావించి మన ఐక్యత, మన ఆత్మ గౌరవం తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల్లో మన ఓటు మన పద్మశాలి బీసీల నాయకులకే వేద్దాం. ఓటు మనదే అధికారం కూడా మనదే కావాలని పద్మశాలి, బీసీ నాయకులను గెలిపించుకునే బాధ్యత మనదే అన్నారు. ఈ సందర్భంగా



బీసీల రాజ్యాధికారం కొరకు పోరాడుదాం పోరాడుదాం అని, బీసీల ఐక్యత వర్ధిల్లాలి అని పెద్దపెట్టను నినాదాలు చేసినారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తో పాటు పద్మశాలి సంఘం మరియు బీసీ సంఘాల నాయకులు ఏ రాజేశం, రామస్వామి, జే నారాయణ, రాందాస్, అశోక్ వేముల, డి లక్ష్మీనారాయణ, సత్యనారాయణ ,బొద్దున బాపురావు ,బాపు , పి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 9: ప్రజా జ్యోతి : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడంజరుగుతుందని,ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కువినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ



జిల్లాలో మొదటి విడత ఎన్నికలలో 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. స్టేజ్ 2 ఆర్. ఓ. లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు రాజేశ్వర్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గణపతి, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగ కుటుంబాలకు ఉచిత ఆర్థో శిబిరం

మంచిర్యాల ,9,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : సోమాజి గూడ, హైదరాబాద్ లోని జాయ్ హాస్పిటల్స్ సింగరేణి విశ్రాంత ఉద్యోగ కుటుంబాలకు ఉచిత ఆర్థో క్యాంప్ ను డిసెంబర్ 11 నుంచి 13 వరకు నిర్వహిస్తున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఈ క్యాంప్ లో ప్రముఖ ఆర్థో వైద్యనిపుణుల బృందం పాల్గొని ఎముకల వ్యాధుల పరీక్షలు చేసి సలహాలు ఇస్తారని, ఆసక్తి గల వారు "కాసి విశ్వనాథ రావు మొబైల్ నంబర్ 7382091291లో సంప్రదించగలరని ఆయన సూచించారు .

# తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:** తెలంగాణ సంస్కృతికి నిదర్శనం తెలంగాణ తల్లి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డకు ప్రత్యేకమైన స్థానం ఉంటుందని, మహిళను ఇంటి దేవతగా అభిమానిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో కుటుంబంలో కొడుకు, కూతుళ్లలో ఆడబిడ్డకు ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని, కుటుంబానికి యజమానిగా చేసి రేషన్ కార్డులు, గృహ జ్యోతి, 500




రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఈ సంస్కృతిని భావితరాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికల ప్రక్రియ కోసం రామగుండం పోలీస్ కమీషనరేట్ లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

**రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల ,9,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ పరిధిలో దండేపల్లి, జన్నారం, లక్సెట్టిపేట , పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం, మండలలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న జరగనున్న నేపథ్యంలో ఈ మండలాల్లో డిసెంబర్ 9న సాయంత్రం 5 గంటల నుంచి ఫలితాలు ప్రకటించే వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం తెలిపారు. ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం అని, ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటుచేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, ఫారెస్ట్ అధికారులు, కేంద్ర బలగాలు, హోమ్‌గార్డులు మరియు ఎస్ పి ఓ లకు మాత్రం ఈ నిషేధాలు వర్తించవని తెలిపారు. ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు చట్టపరమైన అనుమతిలేకుండా చేపట్టకూడదని, పోలింగ్




కేంద్రాలకు ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తుపాకులు లేదా ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సిపి స్పష్టం చేశారు. తాత్కాలిక నిర్మాణాలైన షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి తప్పనిసరని, మైకులు, లౌడ్ స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవ్యతిరేకమని వివరించారు.

# టొరంటోలో మందమర్రి ప్రతాపం.

**డాక్టర్ జమీల్ ఖాన్‌కు అంతర్జాతీయ గోల్డ్.**

**మందమర్రి, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):** మందమర్రి / కెనడాలోని టొరంటోలో డిసెంబర్ 4%-%6 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్‌లో మందమర్రికి చెందిన డాక్టర్ పఠాన్ జమీల్ ఖాన్ యాభై ప్లస్, విభాగంలో బంగారు పతకం సాధించి దేశ గర్వాన్ని పెంచారు.ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన 30 దేశాల,2000 మంది క్రీడాకారుల మధ్య, భారత్ తరపున ఒక్కడిగానే పోటీ చేసి విజయం సాధించడం రాష్ట్రవ్యాప్తంగా హర్షం రేపింది.జమీల్ ఖాన్ ఏళ్ల తరబడి చేస్తున్న కఠిన సాధన, క్రమశిక్షణ, అంతర్జాతీయ స్థాయి ట్రైనింగ్,ఈ విజయానికి ప్రధాన కారణమని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నా గెలుపు నా

కుటుంబం, శిష్యులు, మిత్రుల ప్రోత్సాహం ఫలితం.ప్రభుత్వం సహకారం పెరిగితే భారత్, తెలంగాణకు ఇంకా ఎన్నో బిరుదులు తెస్తాను అని తెలిపారు.





# సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల ,9,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగలవాం మంచిర్యాల జిల్లా డిఆర్ డి ఎ పిడి కిషన్ కు వినతి పత్రం ఇచ్చారు .అలాగే సదరన్ క్యాంపు ఏర్పాట్ల సందర్భంగా మంచిర్యాల ప్రభుత్వ దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలని, సదరన్ క్యాంపు వచ్చే దివ్యాంగులకు త్రాగునీరు సౌకర్యం, టెంటు నీడ సౌకర్యం దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.యుడిఐడి ఏర్పాటు దివ్యాంగులందరికీ ఇవ్వాలని ,అర్హులైన దివ్యాంగులకు సర్టిఫికెట్ రెన్యువల్ లేకుండా లైఫ్ ఇవ్వాలని ,క్యాంపుకు వస్తున్న దివ్యాంగులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని, యూ డి ఐ డి కార్డు రానిదివ్యాంగులందరికీ ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరినట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ తెలిపారు .ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి ఎస్ .జిల్లా కన్వీనర్ బి వి అప్పారావు, నస్పూర్ మండల అధ్యక్షుడు కంచర్ల సదానందం, హాజీపూర్ మండల అధ్యక్షుడు చిప్పకుర్తి సురేష్, మంచిర్యాల పట్టణ నాయకులు పోసివేని రవి లు పాల్గొన్నారు.

# మండలంలో ఎన్నికల తుఫాన్ మొదలు

**జైపూర్:డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల రాజకీయాలు రోజురోజుకు ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు విడుదల కావడంతో గ్రామాల రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. గుర్తులు ఖరారైన వెంటనే అభ్యర్థులు తమ తమ బృందాలతో ప్రచార వేగాన్ని పెంచేందుకు సన్నాహాలు పూర్తి చేసుకున్నారు.ప్రతి గ్రామంలోనూ అభ్యర్థులు ఇంటింటా ప్రచారం కోసం ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు నడిబొడ్డునకు దిగుతున్నారు. మద్దతుదారులు, కార్యకర్తలు ప్రచార యుద్ధంలో భాగమై వాతావరణాన్ని హోరాహోరీగా మార్చుతున్నారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థుల మధ్య మాటల యుద్ధం, ఆరోపణల ప్రతియారోపణలతో రాజకీయాలు మరింత రసవత్తరంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.ఇక ఓటర్లు కూడ తమ గ్రామ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎవరు నిజాయతీగా పని చేస్తారు, ఎవరు తమ సమస్యలు పరిష్కరిస్తారు అన్న అంశంపై తీవ్ర పరిశీలనతో ఉన్నారు. అభ్యర్థులు ఇచ్చే హామీలు, గతంలో చేసిన సేవలు, గ్రామ ప్రజలతో ఉన్న అనుబంధం వంటి అంశాలు ఈసారి ఎన్నికల ఫలితాలపై నిర్ణయాత్మకంగా ప్రభావం చూపనుండటంతో ఎన్నికల రంగం ఉత్కంఠగా మారింది.గుర్తులు వచ్చేసిన వెంటనే గ్రామాలు ప్రచార హోరుతో మ్రోగుతున్నాయి. రోజువారీ తాకిడి పెరిగి, సాయంత్రం వరకు అభ్యర్థుల ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటా పర్యటనలు సాగుతూ జైపూర్ మండలంలో రాజకీయ వేడి కొత్త దశకు చేరుకుంది.

# పంచాయతీ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులను నిర్వహించాలి



**తాండూర్ డిసెంబర్ 9 ప్రజాజ్యోతి:** ఈనెల 14న జరుగనున్న పంచాయతీ తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని తాండూర్ మండల ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాలని, ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ సజావుగా నిర్వహించాలన్నారు.తాండూర్ మండలంలో మంగళవారం ప్రిసైడింగ్ అధికారులకు, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో అవగాహన కల్పించారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచిం చారు. చెక్ లిస్ట్‌కు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్మెంట్. సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అబ్జర్వర్ ఈర్ల శంకర్, జనరల్ అబ్జర్వర్ మనోహర్, తహసీల్దార్ జ్యోత్స్న, మాదారం ఎస్సై సౌజన్య, డీఎల్పీవో సతీష్, జోనల్ అధికారులు సంతోష్, మనోహర్, లత తదితరులు పాల్గొన్నారు.తాండూర్ మండలంలో మంగళవారం ప్రిసైడింగ్ అధికారులకు, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో అవగాహన కల్పించారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్ట్ కు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్మెంట్. సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అబ్జర్వర్ ఈర్ల శంకర్, జనరల్ అబ్జర్వర్ మనోహర్, తహసీల్దార్ జ్యోత్స్న, మాదారం ఎస్సై సౌజన్య, డీఎల్పీవో సతీష్, జోనల్ అధికారులు సంతోష్, మనోహర్, లత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను అధికారులతో కలిసి సందర్శించిన సిర్పూర్(టి)మండల ప్రత్యేక అధికారి ధర్మేంద్ర





**డిసెంబర్9,సిర్పూర్(టి) నియో జకవర్గం: ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో ఉన్న ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జడ్.పి.హెచ్.ఎస్, అదేవిధంగా ఈడెన్ గార్డెన్ ప్రైవేట్ స్కూల్ లను మండల స్పెషల్ ఆఫీసర్ ధర్మేంద్ర,డిఎస్పి వహీద్ ఉద్దీన్,సీఐ సంతోష్ కుమార్, తహసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీఓ సత్యనారాయణ, లతో కలిసి సందర్శించారు.పకడ్బందీ ఏర్పాట్లు నడుమ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించా లని ఆదేశించారు.రెండు విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికల విధుల ను అధికారులు సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. పోలింగ్ పరిసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల రోజు ఎన్నికల అనంతరం నిర్వహించే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తల గురించి సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం బ్యాలెట్ పత్రల పంపిణీ కేంద్రాల వద్ద చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు వచ్చి వెళ్లడానికి ఒకే మార్గం ఉండేటట్లు చూసుకోవా లని అన్నారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పోలింగ్ సమయం ముగిసిన వెంటనే ఎవరిని అనుమతించకూడదని అన్నారు. పోలింగ్ కేంద్రాలు ప్రచారం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక అయ్యేవరకు పోలీస్ బందోబస్తు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు.ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఇతర ప్రాంతాల్లో ఎక్కువమంది గుంపులు లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు - సీఐ శశిధర్ రెడ్డి.

**మందమర్రి, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):** మందమర్రి ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంపొందించే ఉద్దేశంతో మందమర్రి మండలంలోని పలు గ్రామాల్లో సర్కిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మందమర్రి సర్కిల్ పరిధిలోని చిర్రకుంట, పులిమడుగు, గుడిపెల్లి వెంకటాపుర్ గ్రామలలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా, పూర్తి స్వేచ్ఛతో, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ శాఖ శాంతియుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, ప్రజలు సహకరించి ఈ ప్రజాస్వామ్య ప్రక్రియను సఫలీకృతం చేయాలని కోరారు.







## అభివృద్ధి శూన్యం - బాల్క సుమన్.

**మందమర్రి, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని సాయిబాబా ఆలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ కేసీఆర్ నిర్వహించిన దీక్ష దివస్ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన రోజు విజయ్ దివస్ అని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తి అయిందని పట్టణంలోని నిరుపేదల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నేటికి అర్హులకు అందజేయలేదని ఆరోపించారు. తన హయాంలో మంజూరు అయిన నిధులతో పనులు జరుగుతున్నాయి అని మంత్రి అభివృద్ధి చేసింది శూన్యం అని అన్నారు. పామాయిల్ పరిశ్రమ కోసం తను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వివేక్ కార్మిక శాఖ మంత్రి అయ్యారని పామాయిల్ పరిశ్రమను బెల్లంపల్లికి తరలించడం జరిగిందని అన్నారు. 45000 ఉద్యోగులను అందిస్తానని చెప్పి చేసింది ఏమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సంపత్, రాజా రమేష్, మాజీ జెడ్పీటీసీ వేల్పుల రవి, బడికెల సంపత్, మద్ది శంకర్, అబ్బాస్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ఆకస్మికంగా తనిఖీ




**డిసెంబర్ 09: సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో విద్యా ప్రమాణాలను బలోపేతం చేసేందుకు ఏసీఎంఓ పూర్ణ ఉద్దవ్ తో పాటు స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ రాథోడ్ రవీందర్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని సాటిలైట్ సెంటర్ రౌట సంకెపల్లి గిరిజన సంక్షేమ ప్రాథ మిక పాఠశాల ఆర్ఆర్ కాలనీ లను వరుసగా సందర్శించారు. సాటిలైట్ సెంటర్ రౌట సంకెపల్లి పాఠశాల పరిశీలన ఉపాధ్యాయు లు బోధన పద్ధతులు, హాజరు, విద్యార్థుల విద్యా సామర్థ్యాలపై ఏసీఎంఓ సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కంప్యూటర్ విద్యా స్థితిగతులపై విద్యార్థులు%-%ఉపాధ్యాయులను అడిగి వివరాలు సేకరించారు. ఆర్ఆర్ కాలనీ గిరిజన సంక్షేమ పాఠశాల సందర్శన విద్యార్థుల గణిత పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా పరీక్షించారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లో నైనా నాణ్యమైన విద్యను అందించాలి అని ఉపాధ్యాయు లకు సూచించారు. పాఠశాల వాతావరణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని ఆదేశించారు.మధ్యాహ్న భోజనం, క్రీడా సామగ్రి, పాఠశాల రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఉపాధ్యాయులకు స్పష్టమైన సూచనలు ఉపాధ్యా యులు సమయానికి బడికి హాజరై గిరిజన ప్రాంత విద్యార్థుల మౌలిక విద్యా హక్కులను కాపాడుతూ నాణ్యమైన బోధన అందించాలన్నారు.విద్యార్థుల ఉన్నతిని లక్ష్యంగా పెట్టుకొని ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఈ ఆకస్మిక పర్యవేక్షణతో పాఠశాలల విద్యా వ్యవస్థ, విద్యార్థుల అభ్యాస వాతావరణం మరింత మెరుగు పడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ఓటు వేసి గెలిపించడం మీ బాధ్యత- అభివృద్ధి నా బాధ్యత....ప్రశ్నించే గొంతుక..

**ఎదిరించే వారు లేకుంటే బెదిరించే వారిదే రాజ్యం... యువకులు మేలుకోండి...**

**5వ. వార్డు సభ్యులు.కుమ్మరి లింగయ్య....**




**చింతల మానేపల్లి :డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి న్యూస్,):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా స్థానిక సంస్థ పంచాయితీ ఎన్నికల్లో ఉట్స్ సారంగపల్లి గ్రామ పంచాయతీ లో 5వ వార్డు గా ప్రజసౌమ్య బద్దంగా భారత రాజ్యాంగానియామ వళి ననుసరించి స్వేచ్చ యూత నిష్ప క్ష పాత మైన అభ్యర్థిగా రాజకీయ ప్రలోబాలకు లొంగకుండా నిలబడ్డ అభ్యర్థి కుమ్మరి లింగయ్య కు గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామము లోని 5వ, వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం నా బాధ్యత అని, అన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో తీవ్ర అవినీతి జరిగిందని ప్రశ్నించేవారులేక జీపీ లో 3కోట్లు, పనులు చేయకుండా గత సంవత్సరాలనుండి జీపీ పాలకులు స్వహా చేసారని. మరుగుదొడ్లు 594మంజూరు కాగా 71లక్షలు స్వాహా చేసారని. అదే కాకుండాఅర్కగూడ, మద్దిగూడ, సలుగుపల్లిలో , పనులు అసలే చేయకుండా, ఎం బి రికార్డు లు సృష్టించి కేంద్ర/రాష్ట్ర బడ్జెట్ స్వాహా చేసారని. జే ఇ నీ వివరణ కోరగా ఉట్స్ సారంగపల్లి జీపీ కి సంబంధించిన ఎం బి లపై ఒక్క ఎం బి ఇవ్వలేదని, సంతకం కూడా చేయలేదనీ బిల్లులు స్వాహా చేసారని అన్నారు. గ్రామంలో వార్డులలో అభివృద్ధి జరుగలంటే భారీ మెజారిటీతో గెలిపించాలని, గెలిచిన,తర్వాత మరుగుదొడ్లు లబ్ది దారుల డబ్బులు రికవరీ చెసి ప్రజలకు ఇప్పిస్తానని, స్వాహా చేసిన డబ్బులు కూడా క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి బాద్యులపై చర్యలు రికవరీ చేపిస్తామని,ఇట్టి విషయం పై గ్రీవెన్స్, డి ఆర్ డి ఏ ఎంపీడీఓ కు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని 10సంవత్సరాలనుండి ఒకే ప్రభ్యుత్వం ఉన్నందున అన్ని సమస్యలు పరిష్కరించకుండా జీపీ కి అన్యాయం గా అవినీతి అవకాశం వచ్చిందనీ, నూతన ఏర్పడ్డ ప్రభుత్వము అధికారులు విచారణ చేపట్టాలని, నా వద్ద ఆర్టీ ఐ ద్వారా జీపీ లో దరఖాస్తు పెట్టి అన్ని ఆధారాలుసేకరించానని, అన్ని నా వద్ద ఉన్నాయని,బోరింగ్ మెకానిక్ కు 2సంవత్సరాలనుండి బోరింగ్ రిపేర్ చేసిన బుదయ్య కు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని మనోవేదనకుమానసికంగా ప్రాధేయపడుతున్నారని, ఎదిరించే వారు లేకుంటే బెదిరించే వారిదే రాజ్యం.ఉన్నట్లుందని వార్డు ప్రజలకుతెలిపారు. సైడ్ డ్రైనేజి,నిర్మాణం చేయి స్తా నాని, మరుగుదొడ్ల బిల్లులు ఇప్పిస్తానని హామీ ఇస్తూన్నానని.ఆదివాసీలపేరట పదవి, అధికారం, రాజకీయ నాయకులఅండతో అవినీతి చేసారని, తప్పులనుకప్పి పుచ్చుట కై అధికారం ఉన్న పార్టీలో అవినీతి పాలకులు చేరుతున్నారనీ, ఏ పార్టీలో ఉన్న అవినీతిని వెలికి తీయక తప్పదని, నాడు బి ఆర్ ఎస్, నేడు కాంగ్రెస్ అంటూ పదవుల కోసం పాకులాడే గల్లీ నాయకుల, తొట్టి గ్యాంగుల వల్ల గ్రామాలు, జీపీ లు అభివృద్ధి జరగడం లేదని, ఓటుకు నోటు ఉన్నన్ని రోజులు అభివృద్ధి జరుగదని, మార్పు రావాలి, యువకులు మేల్కొని ప్రధాన పాత్రవహించి మార్పును కోరాలని అన్నారు. బోరింగ్ రిపేర్ చేసిన బుదయ్య కు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని మనోవేదనకు మానసికంగా ప్రాధేయపడుతున్నారని,ఎదిరించే వారు లేకుంటే బెదిరించే వారిదే రాజ్యంఉన్నట్లుందని,.వార్డు ప్రజలకు హామీ ఇస్తూన్నానని.అన్నారు.

# డిజాతీయ ఆరోగ్య మిషన్ పనిచేస్తున్న ఉద్యోగులకు 3 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని

- **జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్**
- **డి.ఎం.అండ్.హెచ్.ఓ. డాక్టర్.అనిత కు వినతి పత్రం ఇచ్చిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు**

**మంచిర్యాల,9 డిసెంబర్, ( ప్రజా జ్యోతి):** జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు 3 నెలలుగా ఇవ్వని పెండింగ్ వేతనాలను చెల్లించాలని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. అనిత కు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ (ఏఐటీయూసీ అనుబంధం) ఎంప్లాయిస్ యూనియన్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్ మాట్లాడుతూ, ఉద్యోగులకు రావలసిన 3 నెలల వేతనాలు అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల వేతనాలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని కోరారు. అదేవిధంగా, కాంటిజెంట్ వర్కర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 15 వేల 600 చెల్లించాలని, అలాగే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు, పబ్లిక్ హెల్త్ మేనేజర్ కు 19 వేల 500 లను జీవో నెంబర్ 1195 ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ.ఎన్.ఎం.కళావతి మాట్లాడుతూ, ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 10 లక్షలను చెల్లించాలన్నారు. మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఉద్యోగులు ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని , లేనిఎడల ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 20 డిసెంబర్ 2025 నిరవధిక సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని ఉద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సీ.డీ.అరుణ్ శ్రీ, డీ.పీ.ఓ.శాంతి , ఏం.ఎల్.హచ్ పీ. తేజ , స్టాఫ్ నర్స్ రజిత, ఏ.ఎన్.ఎం.లు రాజా లక్ష్మీ, ఉమాదేవి, డాటా ఎంట్రీ ఆపరేటర్ శివ , తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల మెడికల్ కాలేజీకి రెండు బస్సుల కొనుగోలుకు 80 లక్షల ప్రతిపాదన

- **జిల్లా కలెక్టర్‌కు ఎంపీ వంశీకృష్ణ లేఖ**



**మంచిర్యాల, 9,డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపక సిబ్బందికి అత్యవసరమైన రవాణా సదుపాయాలను మెరుగుపరచడానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, రెండు బస్సుల కొనుగోలుకు మొత్తం 80 లక్షల ఎంపీ లాడ్స్ నిధుల నుంచి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఎంపీ అధికారికంగా లేఖ సమర్పించారు. ఎంపీ వంశీకృష్ణ సమర్పించిన లేఖ వివరాల ప్రకారం, ప్రస్తుతం ఒక్క బస్సు అంచనా వ్యయం 40 లక్షలు, రెండు బస్సుల కోసం మొత్తం 80 లక్షలు అవసరమని తెలిపారు. ఈ బస్సులు మెడికల్ విద్యార్థులు, ఇంటర్న్లు, అధ్యాపక సిబ్బంది ప్రతిరోజూ ఎదుర్కొనే రవాణా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఎంపి స్పష్టం చేశారు.ఈ బస్సుల ద్వారా ఉపయోగపడే ముఖ్య అంశాలను తెలిపారు. విద్యార్థుల క్లినికల్ పోస్టింగ్స్, అకడమిక్ ఫీల్డ్ విజిట్స్ కోసం, గ్రామీణ వైద్య శిబిరాలు మరియు మెడికల్ అవుట్‌రిచ్ కోసం, అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో స్పందన వ్యవస్థ లో విద్యార్థులు సిబ్బందికి రోజువారీ రవాణా గా ఉపయోగ పడతాయని అన్నారు. మెడికల్ కాలేజీ అభివృద్ధి, విద్యార్థుల శిక్షణా ప్రమాణాల పెంపు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణలో ఈ బస్సులు కీలకమని ఎంపీ అభిప్రాయపడ్డారు. మెడికల్ రంగానికి తక్షణ అవసరమైన ఈ సౌకర్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన ఎంపీలడ్స్ నిధుల మంజూరు చేసి విడుదల ప్రక్రియను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను ఎంపీ వంశీకృష్ణ కోరారు.

# మందమర్రిలో అట్టహాసంగా సోనియా గాంధీ 79వ జయంతి వేడుకలు.

**మందమర్రి, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మందమర్రి పట్టణంలో సోనియా గాంధీ 79వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమన్వయంతో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్ తదితరులు పాల్గొని మాట్లాడారు.నేతలు మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి కీలక పాత్ర పోషించారని, ఉద్యమ సమయంలో వచ్చిన ప్రాణనష్టాలు ఆమెను కదిలించాయని పేర్కొన్నారు. పార్టీకి నష్టం వచ్చినా కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి ప్రత్యేక రాష్ట్రాన్ని మంజూరు చేయడం ఆమె నాయకత్వంలోని విశేషమని వారు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా ప్రధానమంత్రి పదవిని వదులుకోవడం వంటి త్యాగం దేశ చరిత్రలో అరుదైన విషయం అని నేతలు గుర్తుచేశారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం. జమీల్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు ఎం. పాషా, మంకు రమేష్, మంద తిరుమల్, మాయ తిరుపతి, గోగుల రాజయ్య, ఎం. సుకూర్, కనకం రాజు, బుర్ర ఆంజనేయులు, బూడిద శంకర్, జమాల్పూర్ నర్సోజి, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, వద్దూరు సునీల్ కుమార్, రాయబారం కిరణ్, వెంకటేష్, సామ్యూల్ కిరణ్, లక్ష్మణ్, రాజేష్, శ్రీనివాస్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

